697) రామక్రియ

ప॥ పెరిగి పెద్దగాను మరి పిన్నవాడగాను । యిరవుగ నే బుదెరిగెడి దెపుడు ॥

చ॥ కంకిగ బహునరకంబులు చొచ్చితి । నింకా భయ మది యెరగను ।
జంకెనలనే పలుచదువులు చదివితి । మంకుదనం బిది మానదు ॥

చ॥ తియ్యక కడు బెనుదేహాలు మోచితి । నయ్యో యింకా నలయను ॥
నెయ్యపు హేయము నిచ్చలు గడిగెద । చియ్యని రోయను సిగ్గూ బడను ॥

చ॥ ధర్మము సేసితి దానము లొసగితి । కర్మము లింకా గడపను ।
అర్మిలి శ్రీవేంకటాధిప నీకృప । నిర్మలమైతిని నే నిపుడు ॥